# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శనివారం 24.10.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి




08

## తుమ్మిడిహెడ్డి బ్యారేజ్ నిర్మాణ చర్చలకు సిద్ధంగా ఉండాలి

**మహారాష్ట్రతో 152 మీటర్ల ఎత్తున బ్యారేజ్ నిర్మాణానికి ఒప్పించేలా వాదనలు**

**ఈనెల 23 తర్వాత చర్చలకు సానుకూలత తెలిపిన మహారాష్ట్ర సీఎం**

**నీటిపారుదల ప్రాజెక్టుల సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి**



## మంత్రి దుద్దిళ్ల దార్శనికత




## మీ ఇంటివద్దకే 'మీ సేవలు' సక్సెస్

**ప్రారంభించిన నెలరోజుల్లోనే మంచి స్పందన**

**మీ సేవా డోర్‌స్టెప్ డెలివరీ 1100 టోల్‌ఫ్రీ నంబర్**

**వాస్తవం : హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికే షన్స్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దార్శనిక నాయకత్వంలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శ కమైన, అందుబాటులో ఉండే సేవలను అందిం చేందుకు" మీ సేవా" వ్యవ స్థను మరింత బలో పేతం చేస్తోంది.ప్రజలు ఇకపై ఆదాయ, కుల, నివాస, జనన, మరణ ధ్రువీకరణ పత్రాల తో పాటు ఆధార్ నమోదు, ఆధార్ వివరాల అప్ డేట్ వంటి పలు సేవలను తమ ఇంటి వద్దనే పొందవచ్చు.ఇందుకోసం మీ సేవా కేంద్రాలు లేదా ఆధార్ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, క్యూలలో వేచి ఉండకుండా "మీ సేవా డోర్‌స్టెప్ డెలివరీ సేవ" ద్వారా సేవలను పొందే అవకాశం కల్పించారు.ప్రజలు టోల్‌ఫ్రీ నంబర్ "1100"కు కాల్ చేయడం, మీసేవా పౌరుల పోర్టల్ ద్వారా అభ్యర్థన నమో దు చేయడం ద్వారా ఈ సేవలను పొందవచ్చు. ఆతర్వాత మీ సేవా ప్రతినిధి నిర్ణీత సమయంలో ఇంటికి వచ్చి అవసరమైన సేవను అందిస్తారు.ఈ సేవ ప్రారం భమైన మొదటి నెలలోనే 1100 టోల్‌ఫ్రీ హెల్ప్ లైన్‌కు ప్రజల నుంచి 3,885 కాల్స్ వచ్చాయి. ప్రజలకు ప్రభుత్వ సేవ లను మరింత చేరువ చేయడం, పారదర్శకమైన పాలనను అందిం చడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దార్శని కతలో ఈ కార్యక్రమం ఒక భాగం. ప్రస్తుతం ఈ డోర్‌స్టెప్ సేవలు క్యూర్ (క్యూర్) పరిధిలోని ప్రాం తాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. బుక్ చేసుకున్న సర్వీస్ ప్రకారం వర్తించే సేవా రుసు ములు చెల్లించాల్సి ఉంటుంది. టోల్‌ఫ్రీ నంబర్ 1100 కు కాల్ చేయండి లేదా మీ సేవా పౌరుల పోర్టల్ ద్వారా అభ్యర్థన నమోదు చేయండి. అవస రమైన ధ్రువీకరణ పత్రం లేదా ఆధార్ సేవను ఎంచుకుని, కాల్ సెంటర్ ప్రతి నిధికి అవసరమైన వివరాలను అందించండి. నిర్ణ యించిన సమయంలో మీ సేవా డోర్‌స్టెప్ ప్రతినిధి మీ ఇంటికి వచ్చి అవసరమైన సేవను అందిస్తారు.

### సాగునీరు దేవుడెరుగు..

## తాగునీరే కష్టం

**సీఎం రేవంత్**



**హైదరాబాద్:** రాబోయే కాలంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రతరం అయ్యే అవకాశం ఉందని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి హెచ్చరించారు. వందకు పైగా దేశా ల్లో ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశం ఉందన్నారు. ఈ ఎల్‌నినో ప్రభావంతో కరువు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఆరు నెలలుగా కరువుపై ప్రజలను అప్రమత్తం చేస్తూనే ఉన్నామని, వచ్చే జూలై వరకూ ఎల్‌నినో ప్రభావం ఉంటుందన్నారు సీఎం రేవంత్. సాగుకు నీరిచ్చే అవకాశం కాదు.. తాగునీరుకే కష్టా లు చూడాల్సిన పరిస్థితులు రావొచ్చన్నారు. శుక్రవారం ప్రజాభవన్‌లో ఎల్‌నినో ప్రభావంపై అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. దీనిలో భాగంగా రేవంత్ మాట్లాడుతూ.. 'కరువు, భూకంపాలు, వరదలు, ఇవన్నీ ప్రకృతి విపత్తులే. జాగ్రత్తలు తీసుకుంటే ప్రకృతి విపత్తుల నుంచి బయటపడొచ్చు. ఆరు నెలలుగా కరువుపై ప్రజలను అప్రమత్తం చేస్తూనే ఉన్నాం. . జూలై వరకూ ఎల్‌నినో ప్రభా వం ఉంటుంది. సాగునీరు దేవుడెరుగు.. తాగునీటికి కూడా కష్టమవుతుంది. జనా లు ఇళ్ల నుంచి బయటకు కూడా రాని పరిస్థితి వస్తుంది. ప్రజల్ని భాగస్వామ్యం చేయకుండా కరువును ఎదుర్కోలేం. మానవత్వాన్ని కూడగట్టుకుని ముందుకు సాగాలి 'మనం అంటే గిట్టని వాళ్ళు దుష్ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాలో కావాలని బురద చల్లుతున్నారు. మామ అల్లుళ్లు అతి తెలివి ప్రదర్శిస్తున్నారు.కరో నా ఉత్తదే అని కేసీఆర్ ప్రచారం చేశారు. కాంగ్రెస్ కరువు అనడం అన్యాయం. ఎల్ నినో ప్రభావంతో కరువు వస్తోంది. మహారాష్ట్రలో తాగే నీరు కూడా రేషన్లో ఇస్తున్నారు. తాగు నీరుకు తీవ్ర కష్టాలు రానున్నాయి. ఎండ కాలంలో ఊహించని పరిస్థితులు వస్తాయి. ప్రజలకు అవగాహన కల్పించాలి' అని స్పష్టం చేశారు.

### ఏపీ రావణ కాష్టం..

## బాబు సర్కార్ అష్ట కుట్రలు

**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**



**తాడేపల్లి:** ఏపీని రావణ కాష్ఠంగా మార్చేలా అష్టకుట్రలు పన్నారం టూ చంద్రబాబు సర్కార్‌పై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మండి పడ్డారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లా డుతూ.. కుట్రలకు పితామహుడు చంద్ర బాబేనని.. ఫోర్జరీ, మోసాలు, కుట్రలు తారాస్థాయికి చేరాయ న్నారు. చంద్రబాబు, ఎస్ఈసీ ఆధ్వర్యంలో కుట్రలు జరుగుతు న్నాయంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రజలకు చేసిన మంచిని చూపిం చి ఓట్లు అడగాల్సిన చంద్రబాబు, ఎన్నికల్లో పోటీనే లేకుండా చేసేందుకు కుట్రలు చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లోనూ సంక్షేమ పథకాలను అమలు చేసి, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 95 శాతం నెరవేర్చి ఎన్ని కలకు వెళ్లింది. గత ఎన్నికల్లో ప్రజలకు చేసిన పనుల ప్రోగ్రెస్ రిపోర్టు చూపించి 86 శాతం స్థానాల్లో విజయం సాధించాం. నేడు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీల అమలుపై ప్రజలు చంద్రబా బును నిలదీస్తున్న పరిస్థితి ఉంది. ప్రజల్లో వ్యతిరేకత పెరగడంతో ఎన్నికలనే స్వేచ్ఛగా జరగనివ్వకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారు" అని వైఎస్ జగన్ మండిపడ్డారు.

## పొట్ట దశలో ఎండుతున్న వరి

**ట్యాకంర్‌తో నీరు పోస్తున్న రైతు**

**వాస్తవం : జైపూర్**

వర్షాభావం, కరెంటు కోతలతో అన్నదాత కన్నీరు పెడుతున్నాడు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన రైతు రామటంకి దేవయ్య తన వరి పంటను కాపాడుకునేందుకు ట్రాక్టర్‌తో నీరు పోస్తున్న దృశ్యం అందరినీ కలచివే స్తోం ది.దేవయ్యకు చెందిన వరి పంట ప్రస్తుతం పొట్ట దశలో ఉంది. ఈ దశలో పొలం లో తగినంత నీరు ఉండకపోతే దిగుబడి పూర్తిగా తగ్గిపోతుంది. అయితే ఎల్ నినో ప్రభా వంతో వర్షాలు కురవక, మరోవైపు వ్యవసాయానికి సరైన కరెంటు సరఫరా లేకపో వడంతో బోర్లు, మోటార్లు పనిచేయడం లేదు. దీంతో పొలం నెర్రెలు బారి ఎండిపో తోంది.పంటపై ప్రేమతో, చేసిన అప్పు వృథా కాకూడదనే ఆవేదనతో దేవయ్య శు క్రవారం తన సొంత ఖర్చుతో ట్రాక్టర్ ట్యాంకర్‌ను అద్దెకు తెచ్చి పొలానికి నీరు






పోశారు. "ఇప్పటికే పెట్టుబడి కోసం వేల రూపాయలు అయ్యింది. పంట ఎండిపోతుంటే చూస్తూ ఊరుకోలేక ట్రాక్టర్‌తో నీళ్లు పోస్తున్నా. గతంలో ఇలాంటి కష్టం ఎప్పుడూ చూడ లేదు. తీవ్ర కరెంటు కోతలతో రైతులం చాలా ఇబ్బంది పడుతున్నాం" అని దేవయ్య ఆవే దన వ్యక్తం చేశారు.వాతావరణ మార్పుల ప్రభావం, కరెంటు సమస్యలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు ఉచిత కరెంటును నిరంత రాయం గా అందించి ఆదుకోవాలని గ్రామ రైతులు కోరుతున్నారు.

# ఆటో రాదు...అంబులెన్స్ పోదు

**హామీలకే పరిమితం**

**ఆచరణలో కనిపించని పరిష్కారం**

**గోదావరిఖని 9వ డివిజన్ ప్రజల గోస**

**(దాసరి వెంకట్ )**

**వాస్తవం : గోదావరిఖని**

"అయ్యా.. మీకు దండం పెడతాం సారూ..! గత ఎనిమిది నెలలుగా మమ్మల్ని పట్టించుకునే నాథుడే లేడు. మా సమస్యలు వినేవారు లేరు.. మా బాధలు తీర్చేవారు లేరు. ఒక ఆటో రాదు.. ఒక రిక్షా రాదు.. చివరికి అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కూడా వచ్చే పరిస్థితి లేదు.. మా బతుకులు ఇంత దయనీయంగా మారినా పట్టించుకునే వారే కరువయ్యారు.. హామీలు ఇస్తున్నారు.. కానీ సమస్యకు పరిష్కారం మాత్రం చూపడం లేదు..!" అంటూ స్థానికులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్న పరిస్థితి ఇది.ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన పాలకులు, అధికారులు తమ సమస్యలను పట్టించుకోవడం లేదన్న భావన స్థానికుల్లో వ్యక్తమవుతోంది. గత ఎనిమిది నెలలుగా సమస్య



పబ్లిక్ వాయిస్

పరిష్కారమవుతుందని ఎదురుచూస్తున్నా హామీలు మాటలకే పరిమితమవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సమస్యను పరిష్కరిస్తామని చెప్పేవారు కనిపిస్తున్నా క్షేత్రస్థాయిలో మార్పు మాత్రం కనిపించడం లేదని వాపోతున్నారు.

**అనారోగ్యంతో బాధపడితే ఆసుపత్రికి వెళ్లేదెలా?**

అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆసుపత్రికి తీసుకెళ్లాలన్నా అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం పొందాలన్నా రవాణా సౌకర్యం ఎంతో అవసరం. అయితే తమ ప్రాంతానికి ఆటోలు రిక్షాలు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కూడా చేరుకోలేని పరిస్థితి ఉంటే రోగుల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

**అంత్యక్రియలకు సైతం ఇబ్బందులేనా?**

వయోభారంతో బాధపడుతున్న వారు అనారోగ్యంతో నడవలేని స్థితిలో ఉన్నవారు అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లాలన్నా కుటుంబ సభ్యులు నానా అవస్థలు పడాల్సి వస్తోందని చెబుతున్నారు .చివరికి ఎవరైనా మృతి చెందితే మృతదేహాన్ని తరలించడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒక ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎనిమిది నెలలుగా పరిష్కారానికి నోచుకోకపోవడం వెనుక కారణాలేమిటి? సమస్య అధికారుల దృష్టికి వెళ్లలేదా? వెళ్లినా ఎందుకు పరిష్కారం కాలేదు? ప్రజలకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలుకు నోచుకోవడం లేదు? అన్న ప్రశ్నలు ఇప్పుడు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి



**హామీలు ఎన్నాళ్లు.. పరిష్కారం ఎప్పుడూ?**

ఎన్నికల సమయంలోనైనా సమస్యలు ఎదురైనప్పుడైనా ప్రజలకు భరోసా ఇవ్వడం సాధారణమే కానీ ఇచ్చిన హామీలను ఆచరణలో చూపించినప్పుడే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. ఎనిమిది నెలలుగా ఎదురుచూస్తున్న తమ సమస్యకు ఇప్పటికైనా పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ఈ సమస్యపై తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని అత్యవసర వైద్య సేవలకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందిస్తారా? అధికార యంత్రాంగం కదులుతుందా? ఎనిమిది నెలలుగా మాటలకే పరిమితమైన హామీలు కార్యరూపం దాలుస్తాయా? లేక ప్రజలు మరి కొంత కాలం ఇలాగే ఇబ్బందులు పడాల్సిం దేనా?.ప్రజల సమస్యకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత ఎవరిది? సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.

**రోడ్లు తవ్విండ్రు..అట్లనే వదిలేసిండ్రు**



నా పేరు.. ఏసం కేశయ్య 55 సంవత్సరాలు మాది 9వ డివిజన్.. కొన్ని నెలల ముందు ఈ రోడ్లు తవ్వినారు కుండీలు వేశారు ...అలాగనే వదిలేశారు... మున్సిపల్ అధికారులు రాజకీయ నాయకులు వస్తున్నారు.... చూస్తున్నారు... వెళుతున్నారు.... మమ్మల్ని పట్టించుకునే నాథుడే లేడు... మా లైన్‌కు ఒక బండి రాదు ..ఒక్క కారు రాదు ఒక ఆటో రాదు .మా పరిస్థితి ఏంటిది సారు.








# ఎన్‌టీపీసీ తెలంగాణకు సేఫ్టీ ఇన్నోవేషన్ అవార్డు-2026

**భద్రతా ప్రమాణాలు వినూత్న విధానాలకు**

**అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు**

**వాస్తవం : గోదావరిఖని**

భద్రతా ప్రమాణాల అమలు వినూత్న భద్రతా విధానాలు ఉద్యోగుల రక్షణకు ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తున్న ఎన్‌టీపీసీ తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టుకు ప్రతిష్ఠాత్మక సేఫ్టీ ఇన్నోవేషన్ అవార్డు--2026 లభించింది.న్యూఢిల్లీలోని లోధి రోడ్డులో ఉన్న ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో అక్టోబర్ 23న ఐ ఇ ఐ - ఎస్ క్యూ ఫ్ -ఆధ్వర్యంలో నిర్వహించిన 23వ అంతర్జాతీయ భద్రతా సదస్సు--2026లో ఈ అవార్డును ప్రదానం చేశారు.ఎన్‌టీపీసీ తెలంగాణ తరపున ఏజీఎం (ఈఎండీ) శ్రీ రజనీష్ చంద్ర సన్యాల్, సీనియర్ మేనేజర్ (సేఫ్టీ) శ్రీ ఏ వి ఎన్ రెడ్డి అవార్డును స్వీకరించారు. సంస్థలో భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వినూత్న భద్రతా పద్ధతులను అమలు చేయడంతో పాటు ఉద్యోగులందరిలో భద్రతపై అవగాహన పెంపొందించేందుకు చేస్తున్న నిరంతర కృషికి ఈ పురస్కారం గుర్తింపుగా నిలిచింది. సురక్షితమైన పని వాతావరణాన్ని కల్పించేందుకు ఎన్‌టీపీసీ తెలంగాణ బృందం చేస్తున్న సమష్టి కృషికి ఈ అవార్డు నిదర్శనంగా నిలిచింది.ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం ఎన్‌టీపీసీ తెలంగాణకు గర్వకారణంగా నిలవడమే కాకుండా సంస్థ భద్రతా ప్రమాణాల పట్ల చూపుతున్న నిబద్ధతను మరోసారి చాటి చెప్పింది."భద్రతే ప్రథమం - ఎల్లప్పుడూ ప్రతిచోటా" అనే నినాదానికి అనుగుణంగా పనిచేస్తూ ఉద్యోగుల రక్షణకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగు తున్న ఎన్‌టీపీసీ తెలంగాణకు ఈ అవార్డు మరింత ప్రోత్సా హాన్నివ్వనుంది.



# క్రీడలతో ఉద్యోగుల్లో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ

**ఎస్ఓ టు జీఎం చంద్రశేఖర్**

**ఆర్జీ-1 జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఇంటర్ డిపార్ట్‌మెంటల్ క్రికెట్ పోటీలు ప్రారంభం**

**వాస్తవం : గోదావరిఖని**



గోదావరిఖని సింగరేణి సంస్థ రామగుండం ఏరియా-1 పరిధిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటర్ డిపార్ట్‌మెంటల్ క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఆర్జీ-1 ఎస్ఓ టు జీఎం చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఉద్యోగుల్లో శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణతో పోటీల్లో పాల్గొని తమ అత్యుత్తమ ప్రతిభను కనబరచాలని సూచించారు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ జట్టు స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సింగరేణి సంస్థ క్రీడలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు రామగుండం ఏరియా నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వచ్చి జాతీయ స్థాయిలో ముఖ్యంగా కోల్ ఇండియా స్థాయి క్రీడా పోటీల్లో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు తమ ప్రతిభతో ఆర్జీ-1 ఏరియాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ఈ ఇంటర్ డిపార్ట్‌మెంటల్ క్రికెట్ పోటీల్లో ఆర్జీ-1 ఏరియా పరిధిలోని వివిధ గనులు, విభాగాలకు చెందిన జట్లు పాల్గొంటున్నాయి ఉద్యోగుల మధ్య స్నేహభావం ఐక్యత జట్టు స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి క్రీడా పోటీలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి హనుమంతరావు స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ గాండ్ల రాజయ్య కెప్టెన్ హరికిషన్ కన్నెడి భరత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వీబీ-జీ రామ్ జీ ఉపాధి హామీ పథకం అమలులో

# కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

**వ్యవసాయ కూలీలకు 200 రోజుల పని, రోజుకు రూ.800 కూలీ చెల్లించాలి**

**బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె లక్ష్మణ్**

**వాస్తవం : ఎల్కతుర్తి**

తెలంగాణ రాష్ట్రంలో కరువు పరిస్థితులతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు, వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వీబీ-జీ రామ్ జీ ఉపాధి హామీ పథకం అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె లక్ష్మణ్ విమర్శించారు. గ్రామీణ వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించి, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడం లేదని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం ఎల్కతుర్తిలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ, తెలంగాణలో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో బావుల్లో నీరు లేక వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. పంటలు చేతికి రాక రైతులు, వ్యవసాయ కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామాల్లో వ్యవసాయ పనులు లేక కూలీలకు కనీసం జీవనోపాధి దొరకని దుస్థితి నెలకొందని, దీంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఉపాధి హామీ పథకం కింద అదనపు నిధులు కేటాయించి, గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు విస్తృతంగా పని కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచాలని, కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజు కు రూ.800 కూలి చెల్లించాలని కోరారు. రాబోయే రోజుల్లో పశువులకు, ఇతర మూగజీవాలకు పశుగ్రాసం కూడా దొరకని పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని లక్ష్మణ్ హెచ్చరించారు. కరువు ప్రభావంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. వ్యవసాయ కూలీలకు ఏడాది పొడవునా ఉపాధి కల్పించేలా చర్యలు తీసు కోవడంతో పాటు, వారికి గౌరవప్రదమైన జీవనాన్ని అందించేందుకు తగిన కూలీ చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఉపాధి హామీ పథకం లక్ష్యాలు పూర్తిస్థాయిలో నెరవేరడం లేదని, గ్రామీణ పేదలకు స్థిరమైన జీవనోపాధి కల్పించడంలో తీవ్ర లోపాలు ఉన్నాయని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి వ్యవ సాయ కూలీల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేప ట్టాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బీకేఎంయూ జిల్లా అధ్యక్షులు మునియాల బిక్షపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సాంబయ్య, బిల్మురి, తులసిరావు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి

# రీ సర్వే కీలకం



**వాస్తవం : మనోహరాబాద్:**

భూముల రీ సర్వే ప్రక్రియకు రైతులు సహకరించాలని ఏడీ కిషన్ కోరారు. శుక్రవారం మనోహరాబాద్ మండలం ధర్మ రాజుపల్లి గ్రామంలో రైతులకు భూముల రీ సర్వేపై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల వివరాలను పక్కాగా నమోదు చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రీ సర్వే చేపట్టేం దుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సర్వే సమయంలో రైతులు తమ భూములకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులకు అందించాలని సూచించారు. రీ సర్వే ప్రక్రియ సజావుగా సాగేందుకు రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, వివిధ శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీ.. ప్రజాస్వామ్యంపై దాడి

**ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలి**

**ఏఐకేఎంఎస్ పెద్దపల్లి జిల్లా కమిటీ డిమాండ్**



**వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి**

ఓటర్ల జాబితాలో అక్రమాలను నిరసిస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్లకు నల్లగుడ్డలు కట్టుకుని నిరసన కార్యక్రమం నిర్వహించారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) పిలుపులో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు గుండేటి మల్లేశం, ఉపాధ్యక్షుడు మేరుగు చంద్రయ్య మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో విద్యార్థులు, యువతులు, యువకులపై పోలీసులు, ఆర్ఎస్ఎస్-బీజేపీకి చెందిన శక్తులు దాడులకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జరుగుతున్న ప్రజా పోరాటాలకు తమ సంఘం మద్దతు ప్రకటిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు మేరుగు చంద్రయ్య, గుండేటి మల్లేశం, కె. లింగమూర్తి, బోనాల లింగయ్య, ఎం.డి. బాబా, తిర్రి బాలకృష్ణ, తూల్ల గట్టయ్య, ఎల్. శంకర్ తదితరులు పాల్గొన్నారు.


మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190

జర్నలిస్టుల సంక్షేమ సంఘం
Regd No. 914/2015
JSS
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH TRADE UNION



మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

## దళితులపై దాడులు

# ఘటనలపై పోలీసుల విచారణ

**కొనాయిపల్లితో పాటు**

**ఇతర గ్రామాల్లోనూ విచారణ చేపట్టిన తూప్రాన్ డీఎస్పీ**

**వాస్తవం : మనోహరాబాద్:**

బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా మనోహరాబాద్ మండలం కొనాయిపల్లి గ్రామంలో దళితులపై జరిగిన దాడి,కుచారం గ్రామంలో దళిత సర్పంచ్ పట్ల వివక్ష,తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామంలో దళితులపై జరిగిన దాడుల ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ,ఇతర ప్రజాసంఘాలు చేపట్టిన ఆందోళనకు పోలీసు యంత్రాంగం స్పందించింది. గత మూడు రోజులుగా ప్రజాసంఘాలు నిరసనలు చేపడుతూ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించడంతో పాటు జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. ప్రజా





సంఘాల ఆందోళనపై స్పందించిన జిల్లా అధికారులు శుక్రవారం కొనాయిపల్లితో పాటు ఇతర గ్రామాల్లో జరిగిన ఘటనలపై విచారణ చేపట్టేందుకు తూప్రాన్ డీఎస్పీని పంపించారు. ఈ పరిణామంపై కులవివక్ష పోరాట నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అయితే,విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించి బాధితులకు న్యాయం చేయాలని కేవీపీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కొనాయిపల్లి గ్రామ సర్పంచ్,ఆయన అనుచరుల పై నమోదైన కేసులోని సెక్షన్లను మార్చాలని కోరారు. గ్రామం లో పోలీసు పికెట్ ఏర్పాటు చేసి,సర్పంచ్ నుంచి దళితులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దాడులకు పాల్పడిన నిం దితులను తక్షణమే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసు కో వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం. అడివయ్య,సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ఏ. మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యే లక్ష్యం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సేవా సంకల్ప అభియాన్ –డిజిటల్ ఎడ్యుకేషన్ అండ్ ఎంపవర్‌మెంట్ ఇనిషియేటివ్ కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను రాష్ట్ర ప్రభు త్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. గ్రామీణ విద్యార్థులకు డిజిటల్ విద్య, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నైపుణ్యాల ను చేరువ చేయడమే లక్ష్యమని ఆది శ్రీనివాస్ తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందిస్తూ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిది ద్దేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జన సందోహాల మధ్య మంత్రి దామోదర్ అలైబలై

**హాజరైన డీసీసీ చంద్రశేఖర్ రెడ్డి**

**వాస్తవం : అందోల్**





జన సందోహాల మధ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ అలై బలై కార్యక్రమం ధూమ్ ధామ్‌గా కిక్కిరిసిన కాంగ్రెస్ కార్యకర్తల మధ్య జరిగింది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన అలై బలై కార్యక్రమం చౌటుకూరు మండలం తాడదాం పల్లి చౌరస్తా లోని ఒ ఫంక్షన్ హాల్ లో ధూంధాముగా సాగింది. ముందుగా మంత్రి దామోదర్ రాజనర్సింహ అందోల్ నియోజకవర్గంకు మంజూరు చేసిన 2000 కోట్ల అభివృద్ధి పనులను ప్రత్యేక స్రీన్ ద్వారా మంత్రితోపాటు నాయకులు కార్యకర్తలు వీక్షించారు. అనంతరం నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు మండలాల వారీగా ఆయనను కలుసుకొని దసరా శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి కూడా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు (డిసిసి) చంద్రశేఖర్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ అంజయ్య, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, జోగిపేట మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి ,చిట్టిబాబు, జోగిపేట కాంగ్రెస్ కౌన్సిలర్లు నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ పథకం

# లబ్ధిదారుల ఎంపిక

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన ఆర్థిక సహాయ పథకం (చిన్న వ్యాపారం, ఇ–స్కూటర్, ఇ–బైక్) కింద లబ్ధిదారులను ఎంపిక చేశారు. తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోతెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన ఆర్థిక సహాయ పథకం (చిన్న వ్యాపారం, ఇ–స్కూటర్,ఇ–బైక్) కో సం, క్రిస్టియన్ల నుంచి ఆన్‌లైన్ లో అందిన దరఖాస్తుల నుం చి లబ్ధిదారుల ఎంపిక కొరకు జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా స్థాయి సెలెక్షన్ అండ్ మానిటరింగ్ కమిటీ సమక్షంలో ప్రక్రియను నిర్వహించారు. చిన్న వ్యాపారం కోసం మొత్తం 32 దరఖాస్తులు రాగా, లక్ష్యానికి అనుగుణంగా ఇద్దరిని ఎంపిక చేశారు. అలాగే ఇ–స్కూటర్, ఇ–బైక్ కోసం అందిన మొత్తం 28 దరఖాస్తుల నుంచి లక్ష్యానికి అనుగుణంగా మొత్తం 8 మంది అభ్యర్థులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ నేతృ త్వంలో లాటరీ తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కుమారస్వామి, డీఆర్ డీఓ లక్ష్మీనారాయణ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజీవ్ కుమార్, ఎంపీడీఓలు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ సిబ్బంది, క్రిస్టియన్ కమిటీ అధ్య క్షుడు జీవన్, పాస్టర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట సీఐ ఓ. వెంకటేష్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే రోజువారీ విధులు, వివిధ చట్టాలు, నేరాల దర్యాప్తు విధానాలపై అవగాహన కల్పించారు. నేరాల దర్యాప్తులో ఫింగర్‌ప్రింట్ పరికరాల వినియోగం, సీసీ కెమెరాల ప్రాధాన్యత, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ పోలీసులు నేరాల నియంత్రణకు చేస్తున్న కృషిని విద్యార్థులకు తెలియజేశారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులు సైబర్ నేరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు. కార్యక్రమం ద్వారా విద్యార్థులు పోలీసుల విధులు, దర్యాప్తు ప్రక్రియపై ప్రత్యక్ష అవగాహన పొందారు.





# ఇళ్లు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు

**హుస్నాబాద్ ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్**

**వాస్తవం : హుస్నాబాద్ :**

ఇళ్లు లేని నిరుపేదలకు, గుడిసెల్లో నివసిస్తున్న వారికి మొదటి ప్రాధాన్యతనిస్తూ సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం హుస్నాబాద్ నియోజకవర్గం లో ఇందిరమ్మ ఇళ్లను కేటాయించడం జరుగుతుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లపై స్పష్టంగా ఒక ప్రకటన శుక్రవారం విడుదల చేశారు. అత్యంత దయనీయ స్థితిలో నివసిస్తున్న వారికి ముందుగా ఇళ్లను కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు. గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టు నిర్మాణం కారణంగా ఇళ్ళు కోల్పోయి ఇప్పటివరకు ఎలాంటి లబ్ధి పొందని వారికి, కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు నిర్మిస్తున్న నాలుగు వరసల రహదారి విస్తరణలో చిగురుమామిడి, సుందరగిరి ప్రాంతాల్లో ఇళ్లు కోల్పోయిన అర్హులైన కుటుంబాలకు, హుస్నాబాద్ పట్టణం లోని మల్లె చెట్టు చౌరస్తా నుంచి జనగామ మార్గంలో రహదారి విస్తరణ కారణాలతో ఇళ్లు కోల్పోయిన అర్హులకు, హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం చౌటపల్లి వద్ద ఇండస్ట్రియల్ పార్కు కోసం భూములు ఇచ్చిన వారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించేలాగా చర్యలు తీసుకుం టామని



మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు రహదారి విస్తరణ కారణంగా నివాసాలను కోల్పోయిన అర్హులైన నిర్వాసితులకు న్యాయం చేయాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని కలిసిన సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్



**వాస్తవం : చెన్నారావుపేట**

ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని చెన్నారావు పేట సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్ సొసైటీ డైరెక్టర్లతో శుక్రవారం వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు.. నేడు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తల్లి మొదటి వర్ధంతి జరుగగా వారి స్వగృహంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని కలిశారు. ఈ కార్యక్రమంలో ఆవుల రాములు, ఇంద్ర రెడ్డి, వట్టె తిరుపతి రెడ్డి ,మహేందర్ రెడ్డి, చిప్ప లక్ష్మణ్, సిఈవో రవి, ఉప సర్పంచ్ కొర్ర మోహన్ ఉన్నారు.

# నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు

**ప్రసాదించిన అరవింద్ కళ్యాణ్ విషాదంలోనూ మానవత్వం చాటిన కుటుంబ సభ్యులు**

**వాస్తవం : రామగిరి**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడి నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించేలా నిర్ణయం తీసుకున్న కుటుంబ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన ముత్తె అరవింద్ కల్యాణ్ (32) ఈ నెల 22న హన్మకొండలో జరిగిన బైక్ ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషాద సమయంలో అయన కుటుంబ సభ్యులు నేత్రదానానికి ముందుకు వచ్చారు.అరవింద్ కల్యాణ్ సమీప బంధువు లగిశెట్టి రాజకిశోర్ నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. అయన సూచనతో నేత్రదానానికి కుటుంబ సభ్యులు అంగీకరించడంతో ఎల్వీపీ టెక్నిషియన్ నరేందర్ సహకారంతో మృతుడి కార్నియాలను సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంకుకు పంపించారు. ఈ నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించే అవకాశం కలిగింది. నేత్రదాత అరవింద్ కల్యాణ్‌కు పలువురు నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు ముత్తె కల్యాణి, చంద్రమౌళి, సోదరుడు ముత్తె సుమన్ పాటు నేత్రదానంపై అవగా హన కల్పించిన లగిశెట్టి రాజకిశోర్‌ని అభినందించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారు రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షుడు లగిశెట్టి చంద్రమౌళి, జిల్లా అధ్యక్షుడు అరేపల్లి రాజమౌళి, కె. సమ్మయ్య తదితరులు నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.



## నూతన ఎస్ఐని కలిసిన ఫ్రెండ్స్ యూత్ సభ్యులు



**వాస్తవం : చెన్నారావుపేట**

చెన్నారావుపేట మండలానికి నూతనంగా ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పొన్నాల గోవర్ధన్‌ని చెన్నారావుపేట గ్రామ ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐకి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపి, నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆయన చేపట్టే కార్యక్రమాలు విజయవంతం కావాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు మందుల సాగర్,ఉపాధ్యక్షులు ఆకులపెల్లి సుదర్శన్,ప్రధాన కార్యదర్శి భారపాక నవీన్, ముఖ్య సలహాదారులు జంగిలి కిరణ్ మరియు జంగిలి రమేష్,బొమ్మకంటి సాగర్, కోశాధికారి జంగిలి కేశవ, జంగిలి భరత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలి

**మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

**మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో దిశా నిర్దేశం**

**వాస్తవం : హుస్నాబాద్ :**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన హుస్నాబాద్ మండల స్థాయి కార్యకర్తల సమావేశానికి హాజరై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సంద ర్భంగా పార్టీ సంస్థాగత బలోపేతం, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం, పార్టీ నాయకులు మరియు కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం వంటి అంశాలపై చర్చించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కాం గ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని, ఎండగట్టాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేయాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతి నిధులు, గ్రామశాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ హుస్నాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో హుస్నాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముగిసిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ఇటీవల నిర్వహించిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ వేములవాడ నియోజకవర్గ స్థాయి టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది.ఈ టోర్నమెంట్‌లో హోరాహోరీగా జరిగిన పోటీల అనంతరం ప్రథమ బహుమతిని బబ్లు టీమ్ విజేతగా నిలిచి కైవసం చేసుకుంది. ద్వితీయ బహుమతిని తిరుమల్ రెడ్డి టీమ్ సాధించింది.విజేతలకు కప్‌లను ప్రదానం చేశారు.టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకున్నారు. విజేతలు, రన్నరప్ జట్లకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన క్రీడాకారులు, నిర్వాహకులు, క్రీడాభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్ననాటి స్నేహానికి నివాళి

**-స్వర్గీయ మెట్టుపెల్లి రామస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన క్లాస్‌మేట్స్**

**వాస్తవం : గోదావరిఖని**

చిన్ననాటి నుంచి కలిసి చదువుకుని ఎన్నో మధుర జ్ఞాపకాలను పంచుకున్న స్నేహితుడు ఇక లేడనే వార్త క్లాస్‌మేట్స్‌ను కలచివేసింది . పదో తరగతి సహచరుడు చిన్ననాటి మిత్రుడు స్వర్గీయ మెట్టుపెల్లి రామస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన స్నేహితులు తీవ్ర విషాదం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో శుక్రవారం నిర్వహించిన దశదిన పెద్దకర్మ కార్యక్రమానికి చిన్ననాటి మిత్రులు క్లాస్‌మేట్స్ హాజరయ్యారు రామస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తమతో కలిసి చదువుకున్న రోజులను రామస్వామితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. కాలం గడిచినా చిన్ననాటి స్నేహం చెరిగిపోదని ఆ



త్మీయుల జ్ఞాపకాలు ఎప్పటికీ మనసులో నిలి చిపోతాయని పేర్కొన్నారు. రామస్వామి మృతి తమకు తీరని లోటని సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంది నాగరాజు (రిపోర్టర్) ఈసంపెల్లి రవి, మబ్బు శంకర్ పిల్లి జగదీష్ వోల్లాల సత్యనారాయణ జన్నె రామచందర్ తదితర చిన్ననాటి మిత్రులు పాల్గొని స్వర్గీయ రామస్వామికి ఘన నివాళు లర్పించారు

# బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**వాస్తవం : ముధోల్**

ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామానికి చెందిన పలువురు బాధితులను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ భోస్లే నారాయణ రావు పటేల్ పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బెజ్జంకి విట్టల్ రెడ్డి, లింగంపల్లి రుక్మవ్వలు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న మాజీ మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ ఇద్దరిని వేరువేరుగా కలిసి పరామర్శించారు. వారి యొక్క ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు శంకర్ చంద్ర, రావుల శ్రీనివాస్, చంద్రకాంత్ యాదవ్, దేవిదాస్, ప్రేమ్ నాథ్ రెడ్డి, ముత్యం రెడ్డి, అజీజ్, రావుల గంగారెడ్డి, జమీల్, నల్లోల్ల విట్టల్ రెడ్డి, మిన్ను, కృష్ణారెడ్డి, సర్నారెడ్డి తదితరులున్నారు.

# చర్లలో యథేచ్ఛగా గ్రావెల్ అక్రమ తవ్వకాలు

**పట్టించుకోని మండల అధికారులు**

**పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో తరలింపు**

**వాస్తవం : చర్ల**

చర్ల మండల కేంద్రంలోని సాయి నగర్ గుట్ట ప్రాంతంలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు యధేచ్ఛగా సాగుతున్నాయి. అనుమతులు లేకుండానే గుట్టను తవ్వేస్తూ, పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా గ్రావెల్‌ను అక్రమంగా తరలిస్తున్నారు. పట్టపగలే ఇంత తతంగం జరుగుతున్నా మండల అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గుట్ట ప్రాంతం మొత్తం తవ్వకాలతో గుంతలమయంగా మారిందని, ప్రభుత్వానికి గండి కొడుతూ లక్షల రూపాయల గ్రావెల్ ను అక్రమార్కులు తరలించుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి అక్రమ తవ్వకాలపై దాడులు నిర్వహించి, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్



**వాస్తవం : బెజ్జంకి**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని బెజ్జంకి ఎస్సై తోట తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెజ్జంకి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులను ఆహ్వానించి పోలీస్ స్టేషన్ పనితీరు, పోలీసుల విధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలు, స్టేషన్ హౌస్ ఆఫీసర్ విధులు, పోలీస్ సిబ్బంది బాధ్యతలు, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర, ప్రజల రక్షణ కోసం పోలీసులు చేపట్టే చర్యలను వివరించారు. చిన్నతనం నుంచే విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించడం, పోలీస్ వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందించడం, పోలీసుల పట్ల భయాన్ని తొలగించి ప్రజలకు పోలీసుల సేవలను మరింత చేరువ చేయడం ఓపెన్ హౌస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎస్సై తోట తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి పోలీస్ స్టేషన్ సిబ్బంది, కేజీబీవీ, జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి ఉన్నతులు కావాలి




**షేక్ అహ్మద్**

**కొమరం భీం విద్యార్థి నిలయంకు నిత్యావసర సరుకుల వితరణ**

**వాస్తవం : చర్ల**

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని పెద్దమిడిసిలేరు గ్రామానికి చెందిన అటవీశాఖ ఉద్యోగి షేక్ అహ్మద్ అన్నారు. తన జన్మదినం సందర్భంగా ఆయన చర్లలోని వనవాసీ కొమరం భీం విద్యార్థి నిలయంకు 50 కేజీల




బియ్యం, సన్ ఫ్లవర్ ఆయిల్, చింతపండు, కందిపప్పు, స్వీట్స్ తో పాటు ఇతర నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఆదివాసీ విద్యార్థుల చదువుల కొరకు వసతి గృహం నడపడం సంతోషకరమని పేర్కొన్నారు. విద్యార్థులు ఇతర వ్యాపకాలపై దృష్టి సారించకుండా చదువులపైనే శ్రద్ధ వహించాలని, చదువుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందని, చదువుకొని ఉద్యోగం సాధించిన వారిని ఆదర్శంగా తీసుకొని జీవితాన్ని సుస్థిరం చేసుకోవాలని సూచించారు. సంస్థ స్థాపన గిరిజన విద్యార్థుల అభ్యున్నతి కొరకే ఉందన్న విషయాన్ని గమనంలోకి తీసుకొని క్రమశిక్షణతో మెలగి సంస్థకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం నిలయ కమిటీ కార్యదర్శి మురళీ కృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులకు దాతల సహకారం మరువ లేనిదని, సంస్థకు ప్రభుత్వాల నుండి ఎటు వంటి ఆదాయం సమకూరదని, కేవలం దాతల సహకారంతోనే నిర్వహిస్తు న్నామని, దాతలు సహకారం అందించడం శుభపరిణామమని పేర్కొన్నారు. విద్యార్థులు దాతల నమ్మకానికి అనుగుణంగా విద్యనభ్యసించి జీవితంలో స్థిరపడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొమరం భీం నిలయ కమిటీ ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, మజ్జూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.





# మురవడానికే మున్సిపల్ భవనం

**వాస్తవం: రాజేంద్రనగర్**

18.5 కోట్ల ప్రజాధనంతో నిర్మించిన మున్సిపల్ కార్యాలయ భవనం చూసి మురవడానికే తప్ప ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని మణికొండ బిఆర్ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత సంవత్సరం నవంబర్‌లో జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు మణికొండ మున్సిపల్ కమిషనర్ కార్యాలయాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. తదనంతరం మణికొండ మున్సిపాలిటీ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం అయిందన్నారు. ఈ నూతన భవనాన్ని కొన్ని రోజులు నార్సింగ్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయంగా వినియోగించారన్నారని తెలిపారు. అనంతరం గత పది నెలలుగా ఈ భవనాన్ని వాడకపోవడంతో పడావు పడిందని చెప్పారు. ఈ నూతన భవనంలో సకల సౌకర్యాలు అందుబాటులో ఉన్నా అధికారులు ఉపయోగించకపోవడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. మౌలిక వసతులు, సౌకర్యాలు సరిగా లేని నార్సింగ్ మున్సిపల్ సర్కిల్ 45 కార్యాలయాన్ని దురుద్దేశంతో వినియోగించడంలో ఉన్న ఆంతర్యం ఏమిటని అనుమానం వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నార్సింగ్ మున్సిపల్ కార్యాలయాన్ని మణికొండ నూతన భవనానికి మార్చాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

# వార్డు సభ్యుల పోరం అధ్యక్షులుగా చేతి సుధాకర్

**గౌడ వైష్ణవి ఘన విజయం**

**వాస్తవం : రామగిరి:**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన రామగిరి మండల వార్డు సభ్యుల ఫోరం అధ్యక్ష ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయం సాధించింది.ప్రత్యర్థులను పూర్తిగా తుడిచిపెడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పన్నూర్ చేతి సుధాకర్ ఘన విజయం సాధించారు.మొత్తం పోలైన ఓట్లలో కాంగ్రెస్ పార్టీకి 42 ఓట్లు రాగా, ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కేవలం 9 ఓట్లతో సరిపెట్టుకుని ఘోర పరాజయాన్ని మూటగట్టు కుంది.దీంతో సుధాకర్ 33 ఓట్ల మెజారిటీతో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. రామగిరి మండల మహిళా వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షు రాలిగా గౌడ్ వైష్ణవి ఎన్నికయ్యారు.తెలంగాణ రాష్ట్ర ఐటీ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలు,టీపీసీసీ ప్రధాన కార్య దర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు సూచనల మేరకు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ వ్యూహాత్మకంగా వ్యవహరించి పార్టీ శ్రేణులను నడిపించారు.రామగిరి మండల పరిధిలోని సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లు, వివిధ గ్రామాల కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు సైనికుల్లా ఐక్యంగా పనిచేస్తూ పార్టీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా వార్డు సభ్యులతో సమ



న్వయం చేసుకున్నారు.ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలోని అభివృద్ధి, సంక్షేమ పాలనకు ఆకర్షితులై వార్డు సభ్యులు కాంగ్రెస్ వైపు ఏకతాటిపై నిలబడ్డారని తెలిపారు. ప్రత్యర్థుల కుట్రలను తిప్పికొట్టి కాం గ్రెస్ అభ్యర్థి పన్నూర్ చేతి సుధాకర్‌కు మద్దతుగా ఓటు వేసిన వార్డు సభ్యులకు ఆయన శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ ఎన్నికల విజయానికి కీలక పాత్ర పోషించిన రామగిరి మండల సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తల సమష్టి కృషిని కొనియాడుతూ వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రామగిరి మండలంలో కాంగ్రెస్ ఘన విజయంతో పార్టీ శ్రేణుల్లో సంబరాలు అంబరాన్నంటాయి.

# ఘనంగా కొండా మురళీధర్ రావు జన్మదినం



**వరంగల్ చౌరస్తాలో కేక్ కటింగ్, అన్నదానం, దుప్పట్ల పంపిణీ**

**వాస్తవం : వరంగల్ ప్రతినిధి**

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలను వరంగల్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గోపాల్ నవీన్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ నవీన్ రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ కొండా మురళీధర్ రావుకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ 25వ డివిజన్ సీనియర్ నాయకుడు జన్ను శ్యామ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు గోపాల్ నవీన్ రాజుని, శాలువాతో ఘనంగా సత్కరించారు.జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో మరింత అర్థవంతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, నిత్యం నగర పరిశుభ్రత కోసం కృషి చేస్తున్న మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**వాస్తవం : మేడిపల్లి :**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శనివారం విద్యుత్తు లైన్లను టవర్లపై మార్చే పనుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజలకు ఏఈ వినయ్ కుమార్ రెడ్డి ప్రకటనలో తెలియజేశారు. మల్లికార్జున్ నగర్ ఫీడర్ ఉదయం పదిగంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ అంతరాయం విద్యుత్ ఉండని ప్రాం తాలు హేమా నగర్, నైగూడ శివాలయం, ప్రభుత్వ పాఠశాల ప్రాంతం, న్యూ రాంనగర్, కుమ్మరకుంట పలు కాలనీలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.

# పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**కొలన్ సుభాష్ రెడ్డి**

**వాస్తవం : రాజేంద్రనగర్**



ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓట రుగా నమోదు చేసుకోవాలని రాజేంద్రనగర్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ సుభాష్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదర్గూడా పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియ సన్నాహక సమా వేశం జరిగింది. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్లో అర్హులైన అందరూ విధిగా ఓటును నమోదు చేసుకునే విధంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపుని చ్చారు. ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి సాంకేతిక సమ స్యలు తలెత్తకుండా పూర్తి సహాయ సహకారాలు అందించాల ని పార్టీ నాయకులకు సూచించారు. నవంబర్ 6 లోపు ఓటు హక్కు నమోదు చేసుకునేలా ప్రజలను చైతన్యం చేసి బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు.

**ఖైరతాబాద్ జిహెచ్ఎంసి జోనల్ డిప్యూటీ కమిషనర్‌కి**

# నాయకుల దసరా శుభాకాంక్షలు



**వాస్తవం : జూబ్లీహిల్స్**

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ జిహెచ్ఎంసి జోనల్ డిప్యూటీ కమిషనర్‌ని విజయదశమి సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు పొలిటికల్ పార్టీ రిప్రజెంటేటివ్ టిడిపి పార్టీ బాలాజీ గోస్వామితో పాటు వివిధ పార్టీల నాయకులలో కాంగ్రెస్ పార్టీ కాటూరి రమేష్ , బీఎస్పీ పార్టీ ప్రవీణ్ కుమార్, ఎంఐఎం పార్టీ మహమ్మద్ మోసిన్, వీరితోపాటు ఏఈ ఆర్వోలు పాల్గొన్నారు.

# రాజధాని రణభేరి సభకు బయలుదేరిన టిఆర్ఎస్ నాయకులు



**వాస్తవం : రాజేంద్రనగర్**

హైదరాబాదులోని మియాపూర్‌లో జరుగుతున్న రాజధాని రణభేరి సభకు రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. శుక్రవారం కిస్మత్పూర్ టిఆర్ఎస్ నాయకుడు నీరుడు సర్వేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు సభకు బయలుదేరారు. రాబోయే రోజులలో రాజేంద్రనగర్ గడ్డపై టిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

## తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మాణ

# చర్చలకు సిద్ధంగా ఉండాలి

**మహారాష్ట్రతో 152 మీటర్ల ఎత్తున బ్యారేజ్ నిర్మాణానికి ఒప్పించేలా వాదనలు**

**ఈనెల 23 తర్వాత చర్చలకు సానుకూలత తెలిపిన మహారాష్ట్ర సీఎం**

**నీటిపారుదల ప్రాజెక్టుల సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి**

**వాస్తవం : హైదరాబాద్, అక్టోబర్ 23:**

తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మాణంపై మహారాష్ట్ర ప్రభుత్వంతో త్వరలో జరిగే చర్చలకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెల 23 తర్వాత చర్చలకు ఆహ్వానిస్తానని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఇటీవలే సూచనప్రాయంగా తెలియజేశారని సీఎం వెల్లడించారు. శుక్రవారం బోధి పెవిలియన్‌లో సీఎం ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. తుమ్మిడిహెట్టి బ్యారేజ్‌తో పాటు డిండి, అచ్చంపేట ఎత్తిపోతల ప్రాజెక్టులపై పీటముడిగా ఉన్న అంశాలన్నింటినీ ఈ సమావేశంలో చర్చించారు. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తున బ్యారేజ్ నిర్మిస్తే ఎంత నీటిని తెచ్చుకునే వీలుంది.. 150 మీటర్ల ఎత్తున ఎంత నీటిని ఎల్లంపల్లి వరకు తెచ్చుకునే వీలుందనే వివరాలను ఇరిగేషన్ ఇంజనీర్లు సీఎంకు వివరించారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంతో మహారాష్ట్ర పరిధిలో ఎక్కడ కూడా గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం లేదని వివరించారు. 152 మీటర్ల ఎత్తున నిర్మిస్తే దాదాపు 2300 ఎకరాల భూములు ముంపునకు గురవుతాయని, 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే వెయ్యి ఎకరాల లోపే ముంపు ప్రభావం ఉంటుందని వివరించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ...మహారాష్ట్రలో ముంపు ప్రభావాన్ని అంచనా వేసుకొని, సాధ్యమైనంత నీటిని తెచ్చుకునేందుకు వీలుగా ఈ బ్యారేజీ నిర్మించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇప్పటికే కేంద్ర జల సంఘం అధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన రెండు రాష్ట్రాల అధికారుల సమావేశంలో జరిగిన వివరాలన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, సీడబ్ల్యూసీ కోరిన సమాచారాన్ని అందజేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. అటవీ, గిరిజన ప్రాంతం, అత్యంత వెనుకబడిన ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మిస్తున్నామని వివరించారు. అదే లక్ష్యాన్ని సాధించే సంకల్పంతో మహారాష్ట్ర ప్రభుత్వంతో సానుకూల చర్చలు, సంప్రదింపులు జరగాలని సీఎం తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. “జల్, జంగిల్, జమీన్” నినాదంతో ఏళ్లకేళ్లు పోరాడిన అటవీ ప్రాంత వాసులందరికీ ఈ ప్రాజెక్టు ద్వారా మేలు జరగాలని అన్నారు. అందుకే తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్యారేజీ ఎత్తుపై స్పష్టత వచ్చిన తర్వాత.. తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి వరకు నీటిని తెచ్చే ప్రాజెక్టు రూట్ డిజైన్లు, భూసేకరణపై దృష్టి సారించాలని ఇరిగేషన్ ఇంజనీర్లను సీఎం ఆదేశించారు. గతం లోనే 148 మీటర్ల ఎత్తుకు మహారాష్ట్ర అంగీకరించిందని, అంత తక్కువ ఎత్తున బ్యారేజీ నిర్మిస్తే ఆశించినంత



నీటిని తెచ్చుకునే వీల్లేదని సీఎం అన్నారు. అందుకే 152 మీటర్ల ఎత్తున బ్యారేజ్ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు అవసరమైన సాంకేతిక నివేదికలు, నీటి లభ్యత, ముంపు విస్తీర్ణం, ఇతర అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధంగా ఉంచాలన్నారు. ఇటీవల ఢిల్లీలో కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశాల వివరాలు, అక్కడ చర్చించిన అంశాలు, వాళ్లు కోరిన నివేదికలన్నీ వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మహారాష్ట్రతో చర్చల సందర్భంగా తెలంగాణ నీటి అవసరాలను తెలియజేసి, మన వాదనను సమర్థంగా వినిపించాలని మంత్రులకు సీఎం సూచించారు. డిండి ప్రాజెక్టుకు ఏదుల రిజర్వాయర్ నుంచి 0.5 టీఎంసీల నీరు, అచ్చంపేట ఎత్తిపోతల పథకానికి 0.1 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ రెండు ప్రాజెక్టులకు అవసరమయ్యే 0.6 టీఎంసీల నీటిని శ్రీశైలం నుంచి అదనంగా సమకూర్చుకునే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శ్రీశైలం, నార్లాపూర్ నుంచి ఏదుల రిజర్వాయర్ వరకు ఈ అదనపు నీటిని లిఫ్ట్ చేసుకునేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎక్కడెక్కడ పంపులు, పంప్ హౌజ్లు అమర్చాలి.. ఇప్పుడున్న కెనాల్స్, టన్నెల్ సిస్టమ్ సామర్థ్యం సరిపోతుందా.. లేదా ఎక్కడ కాల్వల సామర్థ్యం పెంచుకోవాలనేది ఇరిగేషన్ విభాగం వెంటనే అధ్యయనం చేసి.. అందుకు వీలైన డిజైన్లు తయారు చేసుకోవాలని సీఎం ఆదేశించారు. దీంతో పాలమూరు ప్రాజెక్టు నీటి అవసరాలకు ఎలాంటి కోత పడదని సీఎం స్పష్టం చేశారు. పాలమూరు నీటి కేటాయింపులకు ఆటంకం లేకుండా ఏదుల నుంచి డిండి, అచ్చంపేట ప్రాజెక్టులకు నీటిని అందించేలా ఈ పనులు చేపట్టాలని ఆదేశించారు. నార్లాపూర్ నుంచి డిండికి నీటిని తీసుకోవాలా... ఏదుల నుంచి డిండికి నీటిని తీసుకోవాలనే విషయంలో మహబూబ్నగర్, నల్గొండ జిల్లాల ప్రతినిధుల అభ్యంతరాలు, విజ్ఞప్తులపై సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా నార్లాపూర్ నుంచి నీటిని తరలిస్తే ఎంత ఖర్చవుతుంది.. ఏదుల నుంచి నీటిని తీసుకుంటే ఎంత అంచనా వ్యయమవుతుందనే వివరాలన్నీ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనుకూలతలు, ప్రతికూలతలన్నింటినీ వివరించారు. మధ్యేమార్గంగా పాలమూరు ప్రాజెక్టు నీటికి ఢోకా లేకుండా డిండి, అచ్చంపేట ఎత్తిపోతలకు నీటిని లిఫ్ట్ చేసేందుకు వీలుగా అదనపు నీటిని తెచ్చుకునే పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి చేసిన సూచనకు మంత్రులు మద్దతు తెలిపారు. సమావేశంలో ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్, సీఎంవో సెక్రెటరీ మాణిక్రాజ్‌తో పాటు సెక్రెటరీ (టన్నెల్) కల్నల్ పరీక్షిత్ మెహ్రాతో పాటు ఇరిగేషన్ జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నక్సల్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణ

**కృషి చేసిన పోలీస్ అధికారులను అభినందించిన కేంద్ర హోం మంత్రి**

**సైబర్ నేరాలను అరికట్టడంలో తెలంగాణ నెంబర్ వన్**

**దక్షిణాది రాష్ట్రాల పోలీసు అధికారుల సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి**

**వాస్తవం : హైదరాబాద్, అక్టోబర్ 23:**

తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా నక్సల్ సహిత రాష్ట్రంగా మార్చడంలో కృషిచేసిన తెలంగాణ పోలీస్ అధికారులను కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభినందించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో నిర్వహించిన దక్షిణాది రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారుల సమన్వయ కమిటీ సమావేశాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించి మాట్లాడారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్రాల పోలీసు విభాగాలు, ప్రత్యేక విభాగాల మధ్య మెరుగైన సమన్వయం సాధించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. సమాజానికి భద్రత, రక్షణ అనేవి పునాదుల వంటివి..సమర్థవంతంగా, నైతిక విలువలతో, నిష్పక్షపాతంగా పనిచేసే పోలీసు వ్యవస్థను అందించాలని ప్రజలు కోరుకుంటారని తెలిపారు. పోలీసు వ్యవస్థకు ప్రభుత్వం అందించే వనరులు ఖర్చు మాత్రమే కాదు. మెరుగైన సమాజ నిర్మాణానికి, పౌరుల భద్రతకు చేసే పెట్టుబడిగా నేను భావిస్తున్నా నన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాల నివారణ, నక్సలిజం నిర్మూలన వంటి అన్ని రంగాల్లో తెలంగాణ పోలీసు శాఖ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు, ప్రశంసలు పొందుతోంది అని సీఎం అన్నారు. ప్రధానమంత్రి నిర్వహించిన “ప్రగతి” సమీక్ష సందర్భంగా సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది అని అనడం మనకు గర్వ కారణం అన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణలో “ఈగల్” విభాగం కేంద్ర ప్రభుత్వం నుంచి 80 శాతానికి పైగా మార్కులు సాధించిందనీ, సైబర్ నేరాల ద్వారా పోగొట్టుకున్న డబ్బును బాధితులకు తిరిగి ఇప్పించే విషయంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కొత్త ప్రమాణాలను నెలకొల్పి ఫలితాలను రాబట్టిందని చెప్పారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసు విభాగంలో ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్‌జెండర్లను నియమించిన దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది అని పేర్కొన్నారు.



**పోలీసుల సంక్షేమమే ధ్యేయం...**

పోలీసుల సంక్షేమం కూడా మనకు అత్యంత ముఖ్యమైన అంశమని, పోలీసులు రాష్ట్రం కోసం పోరాడుతారు, ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేస్తారు, అవసరమైతే విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేస్తారు అని కొనియాడారు. వారి సంక్షేమం, వారి కుటుంబాల భవిష్యత్తు ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యతల్లో ఒకటి. పోలీసు సిబ్బంది పిల్లల భవిష్యత్తుకు దేశంలోని అత్యుత్తమ సైనిక్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బందికి, కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ అధికారి వరకు, వారి హోదా, సర్వీసు ఆధారంగా కనీసం రూ. 1 కోటి నుంచి గరిష్ఠంగా రూ. 2 కోట్ల వరకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాం. అటువంటి కుటుంబాలకు గృహ నిర్మాణ స్థలాలు కేటాయిస్తున్నాం. అర్హులైన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం అని సీఎం వివరించారు.



**పోలీసుల సంక్షేమం కూడా మనకు అత్యంత ముఖ్యమైన అంశమని, పోలీసులు రాష్ట్రం కోసం పోరాడుతారు, ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేస్తారు, అవసరమైతే విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేస్తారు అని కొనియాడారు. వారి సంక్షేమం, వారి కుటుంబాల భవిష్యత్తు ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యతల్లో ఒకటి. పోలీసు సిబ్బంది పిల్లల భవిష్యత్తుకు దేశంలోని అత్యుత్తమ సైనిక్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బందికి, కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ అధికారి వరకు, వారి హోదా, సర్వీసు ఆధారంగా కనీసం రూ.1 కోటి నుంచి గరిష్ఠంగా రూ.2 కోట్ల వరకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాం. అటువంటి కుటుంబాలకు గృహ నిర్మాణ స్థలాలు కేటాయిస్తున్నాం. అర్హులైన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం అని సీఎం వివరించారు.**

**అన్ని రాష్ట్రాల పోలీసు విభాగాల సమన్వయం అవసరం**

నేటి పరిస్థితుల్లో ఏ ఒక్క రాష్ట్రం తన ప్రయత్నాలతో మాత్రమే నేరరహితంగా మారడం సాధ్యం కాదు. అన్ని రాష్ట్రాల పోలీసు విభాగాల మధ్య సమన్వయం ఎంతో అవసరం. దక్షిణ భారతదేశాన్ని సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీపై ఉంది అని పోలీసు అధికారులతో అన్నారు. వివిధ రాష్ట్రాల పోలీసు ప్రధాన కార్యాలయాల మధ్య సరిహద్దులు దాటి సమన్వయాన్ని పెంపొందించే పటిష్టమైన వ్యవస్థలను ఏర్పాటు చేయండి. పొరుగు రాష్ట్రాలతో సాంకేతిక మౌలిక సదుపాయాలను, ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ వ్యవస్థను పంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది అని స్పష్టం చేశారు. సమావేశంలో తెలంగాణ డీజీపీ, సీవీ ఆనంద్, కర్ణాటక డీజీపీ డాక్టర్ ఎం.ఏ. సలీమ్, తమిళనాడు డీజీపీ డాక్టర్ మహేష్ అగర్వాల్, పుదుచ్చేరి డీజీపీ షాలిని సింగ్, లక్షద్వీప్ ఏడీజీ బి. శంకర్ జైస్వాల్, కేరళ ఐజీ అజీతా బేగం, ఆంధ్రప్రదేశ్ ఐజీపీ రవి కృష్ణ, ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్, లా అండ్ ఆర్డర్ డీజీ మహేష్ భగవత్, సీఐడీ డీజీ చారు సిన్హా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్, ఆపరేషన్స్ విభాగం డీజీ అనిల్ కుమార్ లు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పనితీరును మెరుగుపరచాలి**
**జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**



**వాస్తవం : వరంగల్ ప్రతినిధి**

జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరచడంతో పాటు చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రీ-స్కూల్ విద్య, మహిళా శిశు సంరక్షణ సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐసీడీఎస్ పరిధిలోని సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, జిల్లా సంక్షేమ అధికారితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.ప్రతి కేంద్రం సందర్శన: సెప్టెంబర్ నెలలో సూపర్‌వైజర్లు చేసిన సందర్శనలను సమీక్షించిన కలెక్టర్, రాబోయే రెండు నెలల్లో జిల్లాలోని ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని తప్పనిసరిగా సందర్శించి లోపాలను సరిచేయాలని ఆదేశించారు.ప్రీ-స్కూల్ విద్య కేంద్రాల్లో పిల్లల హాజరు పెంచాలని, టీచర్లు ప్రీ-స్కూల్ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఆయాలు చొరవ చూపాలని సూచించారు.స్నేహ క్లబ్‌లు: జిల్లాలోని 447 స్నేహ క్లబ్‌లలో 4,000 మందికి పైగా కిశోర బాలికలు ఉన్న నేపథ్యంలో, బాల్యవివాహాలు, వేధింపులపై అవగాహన కల్పించాలని సూచించారు.టీకాలు:వికలాంగచిన్నారులను భవిత కేంద్రాలకు అనుసంధానం చేయాలని, ఎన్‌హెచ్ఎం సిబ్బంది సమ్మె నేపథ్యంలోనూ ఏ చిన్నారికి టీకాలు మిస్ కాకుండా పీహెచ్‌సీలతో సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు.గృహ సందర్శనలు: సూపర్‌వైజర్లు, టీచర్లు క్షేత్రస్థాయిలో గృహ సందర్శనలు సమర్థవంతంగా చేయాలన్నారు.ఎల్‌నినో ప్రభావాలపై అప్రమత్తత ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో అధిక ఉష్ణోగ్రతల ప్రభావాన్ని తగ్గించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. తాగునీటి లభ్యత, పోషకాహార సరఫరాలో అంతరాయం లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) వైవి గణేష్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

మానేరు వాగులో విషాదం..

# యువకుడు మృతి

**భర్తను కాపాడబోయి నీటిలో మునిగిన భార్య.. రక్షించిన స్థానికుడు**



**వాస్తవం : ముత్తారం (మంథని)**

పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామ శివారులోని మానేరు వాగు వద్ద శుక్రవారం విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు నీటిలో మునిగి రత్నాపూర్ గ్రామానికి చెందిన శనిగరపు జయపాల్ (32) మృతి చెందాడు. ఆయన సూరయ్యపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. భర్తను కాపాడే ప్రయత్నంలో భార్య శ్రుతి సైతం నీటిలో మునిగిపోగా,అక్కడే ఉన్న ఈశ్వర్ ఆమెను రక్షించాడు. వివరాల్లోకి వెళితే.. రత్నాపూర్ గ్రామానికి చెందిన జయపాల్ తన భార్య శ్రుతి, కుమార్తెతో కలిసి స్వగ్రామానికి తిరిగి వస్తున్న క్రమంలో ఓడేడు గ్రామ శివారులోని మానేరు వాగు వద్ద ఆగారు. ఈ క్రమంలో జయపాల్ నీటిలోకి దిగగా ప్రమాదవశాత్తు మునిగిపోయాడు. భర్తను కాపాడేందుకు శ్రుతి నీటిలోకి వెళ్లడంతో ఆమె కూడా మునిగిపో సాగింది. ఇది గమనించిన స్థానికుడు ఈశ్వర్ అప్రమత్తమై శ్రుతిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చాడు. అయితే,అప్పటికే జయపాల్ మృతి చెందాడు.అపస్మారక స్థితిలో ఉన్న శ్రుతిని చికిత్స నిమిత్తం మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనపై ముత్తారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు అందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

# స్టీల్ బ్యాంకు ఏర్పాటు అభినందనీయం

**మంత్రి పొన్నంకు కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ అభినందన**

**వాస్తవం : హుస్నాబాద్ :**

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించేందుకు హుస్నాబాద్ నియోజకవర్గంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేపట్టిన స్టీల్ బ్యాంకు ఏర్పాటు అభినందనీయమని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కు లేఖ రాశారు. లేఖ సారాంశంలో కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి ఈ విధంగా పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జరిగే శుభకార్యాలకు, సామూహిక కార్యక్రమాలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించేందుకు స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేయాలనే హుస్నాబాద్ ఎమ్మెల్యే,మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవను కేంద్రమంత్రి ప్రశంసించారు. స్టెయిన్ లెస్ స్టీల్ పాత్రల పూర్తి సెట్లతో స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేయాలని ఆలోచన ప్లాస్టిక్ వినియోగాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను క్షేత్రస్థాయిలో తగ్గించేందుకు దోహదపడుతుందని లేఖలో పేర్కొన్నారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతుందని కేంద్ర మంత్రి వివరించారు. అధిక కాలుష్యానికి కారణమయ్యే తక్కువ ఉపయోగం కలిగిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం, ప్లాస్టిక్ ప్యాకేజింగ్ పై ఉత్పత్తిదారులు విస్తరించిన బాధ్యత అమలు, పర్యావరణ రహిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం వంటి చర్యలు ఇందులో భాగమని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయాల తయారీదారులు, విక్రేతల సంకలనంను 2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విడుదల చేసినట్లు పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలతో పాటు సమాజంలోని అన్ని వర్గాల సమన్వయంతో సమర్థవంతంగా నియంత్రించవచ్చని లేఖలో అభిప్రాయపడ్డారు. శుభకార్యాల్లో స్టీల్ పాత్రలను వినియోగించడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించాలని లక్ష్యంతో మంత్రి పొన్నం ప్రభాకర్ చేపట్టిన చొరవ పర్యావరణ రహిత జీవన విధానాల ప్రోత్సాహానికి దోహదపడనుందని పేర్కొన్నారు.

# తొలగించిన షెడ్ మళ్లీ నిర్మాణం

**కత్తి వెంకట్ రెడ్డి ఫిర్యాదుతో గతంలో తొలగింపు..**

**గాయత్రి హిల్స్‌లో తిరిగి పనులు ప్రారంభం**

**అనుమతులపై స్పష్టత ఇవ్వాలని స్థానికుల డిమాండ్**



**వాస్తవం : మేడిపల్లి :** బోడుప్పల్ సర్కిల్ సెటిలర్స్ ఫోరం అధ్యక్షుడు కత్తి వెంకట్ రెడ్డి, ఫోరం సభ్యులు ఫిర్యాదు మేరకు గాయత్రి హిల్స్ కాలనీలో గత నెలలో భారీ షెడ్ నిర్మాణాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించినట్లు సమాచారం.తాజాగా అదే స్థలంలో మళ్లీ షెడ్ నిర్మాణ పనులు కొనసాగుతుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తొలగించిన నిర్మాణం ఇప్పుడు మళ్లీ ఎలా మొదలైంది? అప్పట్లో అక్రమమని భావించి తొలగించిన నిర్మాణానికి ఇప్పుడు అనుమతులు ఉన్నాయా? ఉంటే ఏ ప్రాతిపదికన ఇచ్చారు? లేక అనుమతులు లేకుండానే నిర్మాణం కొనసాగుతోందా? అన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.ఒకసారి తొలగించిన నిర్మాణం మళ్లీ అదే ప్రాంతంలో కొనసాగుతుండటంతో టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గాయత్రి హిల్స్ కాలనీలో మళ్లీ కొనసాగుతున్న షెడ్ నిర్మాణంపై అధికారులు తక్షణమే స్పందించి, అనుమతుల వివరాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలితే వెంటనే చర్యలు తీసుకోవాలని, బోడుప్పల్ సర్కిల్ పరిధిలో అక్రమ కట్టడాలపై పక్షపాతం లేకుండా తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.



వాస్తవం
2026-09-19
https://www.vasthavam.com/

బోడుప్పల్‌లో అక్రమ షెడ్ల జోరు

అధికారులపై సెటిలర్స్ ఫోరం ఫైర్
బోడుప్పల్ సర్కిల్ లో అక్రమ కట్టడాలపై సెటిలర్స్ ఫోరం
కన్నెర్ర..కమిషనర్, సీఎం దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధం!
విచ్చలవిడిగా అక్రమ షెడ్లు.. బోడుప్పల్ సర్కిల్‌లో ఏం జరుగుతోంది?
బోడుప్పల్‌లో అక్రమ నిర్మాణాలకు బ్రేక్ వేయండి
అక్రమ షెడ్లతో ప్రభుత్వ ఆదాయానికి గండి
బోడుప్పల్ అధికారులపై ఫోరం ఆగ్రహం
ఫ్రీ విలేజ్ ఎదురుగా అక్రమ షెడ్ల హంగామా
అధికారులకు సెటిలర్స్ ఫోరం అల్టిమేటం
మేడిపల్లి : వాస్తవం

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ ఫ్రీ విలేజ్ కాలనీ ఎదుట విచ్చలవిడిగా అక్రమ షెడ్లు వెలుస్తున్నాయని బోడుప్పల్ సెటిలర్స్ ఫోరం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అనుమతులు లేకుండా నిర్మాణాలు కొనసాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఫోరం ప్రతినిధులు ఆరోపించారు. అక్రమ షెడ్ల కారణంగా ప్రభుత్వ ఆదాయానికి భారీగా నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బోడుప్పల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న షెడ్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్,టౌన్ ప్లానింగ్ అధికారులను కోరారు.అధికారులు స్పందించకపోతే మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దృష్టికి సమస్యను తీసుకెళ్తామని,అవసరమైతే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి సైతం బోడుప్పల్ సర్కిల్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాల అంశాన్ని తీసుకెళ్తామని సెటిలర్స్ ఫోరం ప్రతినిధులు తెలిపారు. అక్రమ నిర్మాణాలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.








